# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

సంపుటి : 2 | సంచిక : 270 | శనివారం | 22 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


## మా ప్రభుత్వంలో మహిళలకే ప్రాధాన్యత

**నారాయణపేట, తెలంగాణ ముచ్చట్లు :**



అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేటలో శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోనే మొదటి సారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ.. ■ మిగతా 6లో..



# ఈటల Vs అరుణ ?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక క్లయిమాక్స్‌కు చేరిందా? రేసులో ఇద్దరు నేతలు మిగిలారా? ఎవరి వైపు అధిష్టానం మొగ్గు చూపుతుంది? తొలుత ఈటెల వైపు మొగ్గు చూపినా, అరుణ అయితే బెటరని ఓ అంచనాకు వచ్చిందా? ఈటెలకు మరో పదవి ఇవ్వాలనే ఆలోచన చేస్తోందా? దీనిపై ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరుగుతోంది?తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోంది. తొలుత జనవరి సెకండ్ వీక్‌లో ప్రకటన వస్తుందని జోరుగా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరి చివరలో అని అంటున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని వరంగల్ పర్యటనలో వెల్లడించారు. దీంతో పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ నేతలు, కార్యకర్తల్లో మొదలైంది.తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం బీసీల చుట్టూనే తిరుగుతోంది. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నట్లు కులగణన నివేదిక తేల్చింది. ఈవిషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. సంస్థల ఎన్నికల్లో మా పార్టీ 42 సీట్లను బీసీలకు ఇస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గినా, పార్టీ పరంగా తాము సీట్లు కేటాయిస్తామని స్వయంగా వెల్లడించారు. ఈ క్రమంలో బీజేపీ ఆలోచనలో పడింది.తొలుత ఈటెలను నియమించాలనే దాదాపు ఓ అంచనాకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీని అనుసరిస్తే ఆ ట్రాప్‌లో పడ్డామనే అపవాదు వస్తుందని కమలనాథులు భావిస్తున్నారట. ఎలాంటి సమస్య లేకుండా మహిళకు అప్పగిస్తే బాగుంటుందని మెజార్టీ నేతలు చెబుతున్నారు. అలాగైతే రేసులో ఉన్న ఏకైన మహిళ డీకె అరుణ. మహిళా కోటాలో ఆమెని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే ఈటెలకు బిగ్ షాక్ తప్పదని అంటున్నారు.బీజేపీ ఆలోచన వెనుక కారణాలు చాలానే ఉన్నాయట. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అధ్యక్షురాలిగా డీకే అరుణను నియమిస్తే పార్టీ మంచి ఫలితాలు వస్తాయని లెక్కలు వేస్తోందట ఆ పార్టీ. దీనిద్వారా దక్షిణ తెలంగాణ లో పార్టీ పట్టు సాధించేందుకు అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన పార్టీలు మహిళలకు అధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భం లేదు. ఇది పార్టీకి కలిసి వస్తుందని భావిస్తోందిడీకే అరుణ విషయానికొస్తే.. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఆమె సొంతం. ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఎంపీగా కొనసాగుతున్నారు. అరుణకు పగ్గాలు అప్పగిస్తే పార్టీ బలోపేతం అంచనా వేస్తున్నారు. గతంలో కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా పని చేశారామె. కేంద్రం మైనార్టీ, వక్ఫ్ బోర్డు ఆస్తుల కమిటీలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన తర్వాత తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా డీకే అరుణకు అవకాశం కల్పిస్తారని ఆమె వర్గీయులు భావించారు. అయితే ఆ పదవి బండి సంజయ్‌కు దక్కింది. మరో పదవి వస్తుందని ఆమె చాలా ఆశలు పెట్టారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల్లో వరుసగా బీజేపీ విజయం సాధించింది. ఈ క్రమంలో ఢిల్లీ స్థాయిలో పైరవీలు మొదలైనట్టు తెలుస్తోంది. మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతల ఉత్కంఠకు ఎప్పుడు తెరపడుతుందో చూడాలి...




### కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసుపై

## కీలక పరిణామం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కేసు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని భూపాలపల్లి కోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌ను కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై ఈరోజు (శుక్రవారం) న్యాయస్థానంలో విచారణ జరిగి ంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని గతంలో భూపాలపల్లి కోర్ట్‌లో హత్యకు గురైన సామాజిక కార్య కర్త రాజలింగమూర్తి ప్రైవేటు పిటిషన్ చేశారు. ఈ కేసులో కేసీఆర్‌తో పాటు హరీష్ రావు, మెగా కృష్ణా రెడ్డి, మిగిలిన ప్రతివాదులకు భూపాలపల్లి జిల్లా కోర్ట్ నోటీసులు ఇచ్చింది. వ్యక్తిగతంగా విచారణకు రావాల్సిందిగా జూలై 10, 2024 నోటీసులు ఇచ్చింది భూపాలపల్లి కోర్టు. కింది కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను క్వాష్ చేయాలని కేసీఆర్ తరుపు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఫిర్యా దుదారుడు రాజలింగమూర్తి చనిపోయాడు కాబట్టి కింది కోర్ట్ ఇచ్చిన ఆదేశాలు ఎత్తివేయాలని కేసీఆర్ తరుపు న్యాయవాది కోరారు. ఫిర్యాదుదారుడు హత్యకు గురైన ట్లు న్యూస్‌లో చూశామని హైకోర్టు వ్యాఖ్యా నించింది. ఫిర్యాదుదారుడు చనిపోయిన తరువాత కేసు విచారణ అర్హత ఉండదు కదా అని..

● వివరాలు 6లో..

## అవినీతికి పెద్దపీట వేశారు..

**మెదక్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని కానీ ఆచరణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. ఇవాళ( శుక్రవారం) మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ భవిష్యత్‌కు.. ■ మిగతా 6లో..

## తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**




రేవంత్ రెడ్డి హామీలపై ప్రశ్నిస్తున్నందుకే హరీశ్‌రావుపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ నేతలు ప్రజలపై మత్తు మందు చల్లారు. ఏడో గ్యారంటీగా ప్రజా పాలన అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రతీకార పాలన అమలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై రేవంత్ రెడ్డి కక్ష గట్టి ఓ నేరస్తుడు చక్రధర్‌తో పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారు. అధికారులను పావులుగా వాడుకుని హరీశ్‌రావును ఎంతగా వేధించినా ప్రజల పక్షానే ఉంటారు. హరీశ్‌రావు ఏడు సార్లు సిద్దిపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొవిడ్ సమయంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. రేవంత్ రెడ్డిలాగా హరీశ్‌రావు ఓటుకు నోటు కేసులో పాలుపంచుకోలేదు. ఏదైనా చేసి దేంట్లోనైనా హరీశ్‌రావును..




## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన రేఖా గుప్తా

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న రేఖాగుప్తారాష్ట్రపతి ద్రౌపది ముర్మును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్‌ను సైతం కలుసుకున్నారు. దీనికి ముందు షాలిమార్ భాగ్ నివాసం వద్ద తనను అభినందించేందుకు పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలందరికీ రేఖా గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌ను ఆమోదించినట్టు తెలిపారు. తక్కిన అంశాలను కూడా తదుపరి మంత్రివర్గం సమావేశంలో చర్చిస్తామని చెప్పారు.

## వీర రాఘవరెడ్డిని చంచల్‌గూడా జైలుకు..

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**



చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని పోలీసులు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. మూడు రోజులపాటు కస్టడీలో వీర రాఘవరెడ్డిని పోలీసులు విచారించారు. కస్టడీ ముగియడంతో రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచి ఆ తరువాత వీర రాఘవరెడ్డిని చంచల్‌గూడా జైలుకు తరలించనున్నారు. వీర రాఘవరెడ్డి తెలుగు రాష్ట్రాల్లోని ఆరు ప్రధాన ఆలయాలకు వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. పలుచోట్ల రామరాజ్య స్థాపన కోసం ఫండ్స్ వసూలు చేసినట్టు విచారణలో బయటపడింది. వీర రాఘవరెడ్డికి సంబంధించిన బ్యాంక్ స్టేట్‌మెంట్ కోసం బ్యాంక్‌కు మొయినాబాద్ పోలీసులు లేఖ రాశారు. ఎప్పటి నుంచి విరాళాలు సేకరించారనే దానిపై వివరాలు రాబట్టారు పోలీసులు. ప్రస్తుతం వీర రాఘవరెడ్డి బ్యాంక్ అకౌంట్‌లో 20,000 మాత్రమే ఉన్నట్టు గుర్తించారు. ఈ కేసులో మొత్తం 20 మందిని ఇప్పటి వరకు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. మరో నలుగురు పరారీలో ఉండగా... వారి కోసం మొయినాబాద్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.మూడు రోజుల పాటు వీరరాఘవరెడ్డిని పోలీసులు విచారించిన సమయంలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రామరాజ్య స్థాపన కోసం ఫండ్స్ ఇవ్వాలంటూ పలు ప్రాంతాల్లో ఒత్తిళ్లకు గురిచేసినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్లను వీరరాఘవరెడ్డి ముందు పెట్టి మరీ పోలీసులు విచారించారు. ఏపీ, తెలంగాణలో ఏయే ప్రాంతాల్లో డబ్బులు వసూలు చేశారనే అంశానికి సంబంధించి ఆరా తీశారు. ఎప్పటి నుంచి విరాళాలు సేకరించారు అనే దానిపై కూడా కాప్స్ విచారించారు. అతడి బ్యాంకులో కేవలం 20 వేలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు... అరెస్ట్ కాక ముందే నగదు మొత్తాన్ని డ్రా చేసినట్లు అనుమానిస్తున్నారు.వీరరాఘవరెడ్డి ఓ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి ఏపీ, తెలంగాణలో చాలా మందిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కూడా రామరాజ్యం పేరుతో వారందరికీ పదువులు ఇచ్చి రిక్రూట్ చేయాలని ఆదేశాలిచ్చి డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే చిలుకూరు బాలాజీ ఆలయ అర్చుకుడిపై కూడా దాడి చేసినట్లు సమాచారం. కస్టడీలో అనేక విషయాలను రాబట్టిన పోలీసులు అనంతరం వీరరాఘవరెడ్డిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపర్చారు.



## అంతుచిక్కని వ్యాధి..!

**వనపర్తి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**

తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే బర్డ్ ఫ్లూ ప్రమాద ఘంటికలు మోగుతుండగానే.. కొత్తగా మరో అంతుచిక్కని వ్యాధి కలకలం రేపుతోంది. బర్డ్ ఫ్లూ కారణంగా ఏపీలో పెద్ద సంఖ్యలో ఫారమ్ కోళ్లు, నాటు కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. తెలంగాణ లో కూడా అక్కడక్కడ బర్డ్ ఫ్లూ ఆనవాళ్లు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో వనపర్తి జిల్లా మదనపురం మండలం కొన్నూర్ గ్రామంలో అంతుచిక్కని వ్యాధితో భారీ సంఖ్యలో కోళ్లు మరణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.కొన్నూర్‌లో కోళ్ల మరణానికి కారణమైన వ్యాధి బర్డ్ ఫ్లూలా లేదని, ఏదో అంతుచిక్కని వ్యాధి అందుకు కారణమైందని వనపర్తి జిల్లా వెటర్నరీ అండ్ యానిమల్ హజ్బెండరీ అధికారి కే వెంకటేశ్వర్ చెప్పారు. 'కొన్నూర్‌లోని ఓ ఫామ్‌లో 2,500 కోళ్లు మృత్యువాతపడ్డాయి. మేం ఆ గ్రామానికి వెళ్లి పరిశీలించాం. శాంపిల్స్ సేకరించి.. మిగతా 4లో..

# పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం

**న్యూఢిల్లీ తెలంగాణ ముచ్చట్లు :**
దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది. వాస్తవానికి బీజేపీ లో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి. ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది




పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు.
కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు. అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్‌లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను
కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్‌లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు. మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

**ముంబై, తెలంగాణ ముచ్చట్లు :**
టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అకుం టోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రా మికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విష యంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది.
గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్ప లేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమొబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనేప్లాంట్‌పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..



**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
జాతీయ విద్యా విధానం కింద హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందంటూ తమిళనాడు ప్రభుత్వం, కేంద్రం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని, ప్రతి భాష ఒకదానినొకటి సుసంపన్నం చేసిందని అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని మాట్లాడుతూ, భారత భాషల మధ్య ఎప్పుడూ శత్రుత్వం లేదని స్పష్టం చేశారు. 'భారతీయ భాషలన్నీ ఒకదానికొకటి సుసంపన్న చేసుకున్నాయి. భాషా ప్రాతిపదికగ విభజనలు తెచ్చే ప్రయత్నాలు జరిగినా భారతదేశ ఉమ్మడి భాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చింది. ఇలాంటి అపోహలకు దూరంగా ఉంటూ అన్ని భాషాల సమున్నతికి పాటుపడటం ఒక సామాజిక బాధ్యతగా మనమంతా గుర్తించాలి. ఆ దిశగానే ఈరోజు మరాఠీ భాషతో సహా దేశంలోని అన్ని ప్రధాన భాషల్లోనూ విద్యను ప్రభుత్వం ప్రమోట్ చేస్తోంది" అని ప్రధాని అన్నారు. మహారాష్ట్ర యవత మరాఠీలోనే హైయర్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, మెడికల్ స్టడీస్ చేస్తున్నారని చెప్పారు. లిటరేచర్ అనేది సమాజానికి అద్దంలాంటిదని, సమాజానికి ఒక నిర్దేశకత్వం చూపుతుందని వివరించారు. రిటరరీ సదస్సులు, సంస్థలు ఈ దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద భాషా వైవిధ్యం కలిగి ఉందని, భాషా వైవిధ్యం మన ఐక్యతకు ప్రాథమిక ఆధారమని మోదీ అన్నారు. జాతీయ విద్యావిధానంతో త్రిభాషా సూత్రాన్ని విధించే ప్రయత్నంలో తమపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారంటూ తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



## లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట. యాక్టివ్ మోడ్‌లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష

**అమరావతి, తెలంగాణ ముచ్చట్లు :**
మహిళల రక్షణ విషయంలో పోలీసులు కఠిన వైఖరి అవలంబించాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. మహిళల రక్షణ విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి కలిగి ఉందని.. విద్య, సాధికారత, భద్రత విషయంలో రాజీ ఉండదన్నారు. మహిళల రక్షణ కోసం హెల్ప్ డెస్కుల ఏర్పాటు, అవసరమైన సిబ్బంది ఏర్పాటుపై చర్చించారు. 'సురక్ష' పేరుతో ప్రత్యేక యాప్ రూపకల్పనపై కీలక సూచనలు ఇచ్చారు. మహిళల రక్షణ కోసం స్పెషల్ వింగ్ ఏర్పాటు చేసి.. అవసరమైన సిబ్బంది ఏర్పాటు, వారికి ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు. యాప్ రూపకల్పన మహిళా దినోత్సవమైన మార్చి 8 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఛార్జ్ షీట్ లు పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో సురక్ష టీమ్ లు పెంచి 24 గంటలు నిఘా పెట్టాలని ఆదేశించారు. 112, 181, 1098 వంటి హెల్ప్ లైన్లపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు దగ్గరై.. నేరాలు తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నేరాలు జరిగే ఆస్కారమున్న ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, నిఘా పెంపు వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో టెక్నాలజీని ఉపయోగించుకొని డ్రోన్ల వినియోగం కూడా పెంచాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో మహిళలను దూషిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దానిపై యువతో అవగాహన పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 24 గంటలు డీఎస్పీ స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వీటితోపాటు మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# గిరిజనులకు ఉచిత న్యాయ సేవలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

గిరిజనులకు ఉచిత న్యాయ సేవలు కల్పిస్తున్నాము అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి రజని అన్నారు .శుక్రవారం పెద్దమందడి మండలంలో చికురు చెట్టు తండాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన ప్రజలకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజే శారు. కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా గిరిజ నుల హక్కులను, గిరిజనుల చట్టాలను వివరించారు. బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు. అదేవిధంగా గిరిజనులతో పాటు గిరిజన మహిళలకు పిల్లలకు వయోవృద్ధులకు కూడా ఉచిత న్యాయ




సేవలు కల్పిస్తామని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పుష్పలత సైకియాట్రిస్ట్ మాట్లాడు తూ.. మానసిక సమస్యలతో బాధపడు తున్న వారిని భూత వైద్యుల వద్దకు తీసుకు వెళ్ళరాదు అని వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్య కేంద్రంలో ఉన్న మానసిక వైద్య నిపుణుల దగ్గరకు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇప్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎల్ ఏడిసిఎస్ ఉత్తరయ్య, సఖి లీగల్ కౌన్సిల్ కృష్ణయ్య, పారా లీగల్ వాలంటీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ , పంచాయతీ కార్యదర్శి ప్రీతి సుధా, గ్రామ పెద్దలు ,మహిళలు ,యువత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ మాతృభాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మాతృభాష మీద పట్టు సాధించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు మాతృభాష తెలు గుపై ప్రతిభా పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతు లు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోళ్ళా రేణుక, శ్రీనివాస రావు, గోపీచంద్, వినీల, పార్వతి , త్రివేణి, సుజిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్







**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఈ. లోకేశ్, అదేవిధంగా అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ ఐ.బాలరాజు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## ల్యాబ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ: కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**



ఖమ్మం డిస్ట్రిక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను శు క్రవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్కు ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుండె పోగు నరేష్, ట్రెజరరీ వంకాయల నవీన్, వైస్ ప్రెసిడెం ట్ వినయ్ కుమార్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్ హెడ్‌గా డాక్టర్ జిల్లెల. ఆదిత్య రెడ్డి నియామకం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**




ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంస్థ ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ గా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నియమి తులయ్యారు.ఈ మేరకు ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షు లు ప్రవీణ్ చక్రవర్తి శుక్రవారం నియా మక పత్రాన్ని ఆదిత్య రెడ్డికి అందజేశారు.వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం జయన్న తిరుమలా పూర్ గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ప్రస్తుతం ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తు న్నారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెద్ద కుమారుడు ఆదిత్య రెడ్డి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ కేర్ నేషనల్ హెడ్ గా నియమితులు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ ఆదిత్య రెడ్డి దేశంలోని 28 రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కృషి చేయాలని జాతీయ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి సూచించారు.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏఐపిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ ను సమీకరిస్తానని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు.తన నియామకానికి కృషి చేసిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,ఏఐసిసి లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, అధినాయకురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ, ఏఐపిసి చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి లకు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గీతాన్ష్‌కు మెతుకు వేయు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణ మనవడు చి. గీతాన్ష్ ఐదు రోజుల క్రిందట అనారోగ్యంతో మరణిం చడం జరిగింది. ఆ చిన్నారికి శుక్రవారం మెతుకు వేయు కార్యక్రమం వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తార సింహాద్రి యాదవ్ పాల్గొని చి. గీతాన్ష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్నపసి వయసు లోనే కేవలం నాలుగేళ్ల ప్రాయంలో దురదృష్టవశాత్తు నూరేళ్లు నిండటం చాలా దురదృష్టకరమని, కుటుంబం యొక్క బాధ చాలా విషాదకరమని, ఆ లోటును ఎవరు పూడ్చలేరని విచారం వ్యక్తం చేశారు. కల్లాకపటం



తెలియని ఆ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు చిట్టెమ్మ, పుచ్చకాయల కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, పుచ్చకాయల కోటయ్య పురం అంజన్ కుమార్, మూడుముంతల గంగరాజు బండారు ప్రభాకర్ సిరిపరపు ప్రభాకర్, శీలం పుల్లయ్య, సింగం వెంకన్న యాదవ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూర్ ఉన్ని చేనేత సహకార సంఘాన్ని బలోపేతం చేస్తాం



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు :**

పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని ఉన్ని చేనేత సహకార సంఘాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన వెల్టూర్ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సంఘ భవనంలో రగ్గులను తయారుచేస్తున్న చేనేత కార్మికుల తో ఎమ్మెల్యే మాట్లాడారు.ఈ పారిశ్రామిక సహకార సంఘంలో తయారైన రగ్గులకు తుది మెరుగులు ఇక్కడ ఇవ్వలేకపోతున్నామని దానికోసం హర్యానా వెళ్లవలసి వస్తుందని సంఘం చైర్మన్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అందుకు సనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫినిషింగ్ యూనిట్ ఏర్పాటు కోసం నివేదికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి యూనిట్ మంజూరి కోసం ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు.కార్మికుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డి సి సి బి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ల్యాబ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ: కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం డిస్ట్రిక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్కు ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను విన్నవిం చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుండెపోగు నరేష్, ట్రెజరరీ వంకాయల నవీన్, వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.





## అక్రమంగా పట్టాలు చేసిన తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

**హసన్‌పర్తి, తెలంగాణ ముచ్చట్లు :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో అంగడి భూమిని, చేపల ఉత్పత్తి కేంద్రం భూమిని రక్షించాలని గ్రామస్తులు కలెక్టర్, ఆర్డిఒ,తహసీల్దార్ లకు వినతి పత్రం అందజేశారు.హసన్‌పర్తి మండలము ఎల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములు అక్రమంగా పట్టాలు చేసి పాస్ పుస్తకాలు జారీ చేసిన అధికారులను తక్షణమే విదులనుండి తొలగించి అనధికారంగా అమలు చేసిన పాస్ పుస్తకాలు రద్దు చేయాలనీ హసన్ పర్తి మండల డిప్యూటీ తహసీల్దార్,ఆర్డిఒ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసి రెండు మూడు రోజుల్లో వారిపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని గ్రామా ప్రజలు అధికారులను కోరారు. ఒకవేళ అధికారులు స్పందించని యెడల నేషనల్ హైవే పై గ్రామ ప్రజలందరు ధర్నా చేయడానికి కూడా వెనుకాడమని గ్రామస్థులు హెచ్చరించారు.అక్రమార్కులు ఇచ్చే సొమ్ముకు ఆశపడి తప్పుడు పనులు చేసే అధికారులను సస్పెండ్ చేయాలని గ్రామా ప్రజలు కోరారు.

## రవాణా రంగ కార్మికులకు భద్రత కల్పించండి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



రవాణా రంగ కార్మికుల భద్రత కోసం తీసుకువచ్చిన యాక్సిడెంట్ ప్రమాద బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెన్యువల్ చేసి రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు దయ్యాలా దాసు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. రవాణా రంగ కార్మికుల కోసం గత ప్రభుత్వం 2015 లో ట్రాన్స్పోర్ట్- నాన్ ట్రాన్స్పోర్ట్ ఆటో డ్రైవర్ల కోసం సామాజిక భద్రత స్కీమ్ క్రింద చనిపోయిన డ్రైవర్ల బాధిత కుటుంబాలకు 5 లక్షలు రూపాయలు ఇచ్చి, ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుంది. ఈ స్కీము 2024 అక్టోబర్ 8తో ముగిసింది. 2024లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేయకపోవడంతో ఈ మధ్యకాలంలో పలు ప్రమాదాలలో అనేక మంది ఆటో డ్రైవర్లు చనిపోవడంతో రవాణా రంగ కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ స్కీంను రెన్యువల్ చేసి రవాణా రంగ కార్మికులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ స్కీమును 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచాలని సహజ మరణం మరియు అంగవైకల్యం చెందిన డ్రైవర్లకు 3 లక్షల ప్రమాద భీమాను అమలు చేయాలని కోరారు. సామాజిక భద్రత భీమా పథకానికి రాజీవ్ డ్రైవర్ బీమా పథకం అని పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఉద్యాన కళాశాల విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**

పెద్దమందడి మండలం మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులతో మాట్లాడి ఉద్యాన కళాశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాల్సిందిగా ఎమ్మెల్యే వారికి సూచించారు.కార్యక్రమంలో డిసిసిబి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కళా శాల అసోసియేట్ డీన్ సైదయ్య, అధ్యాపకులు, జడల శంకర స్వామి, జే. శ్రీనివాసులు, షహనాజ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు అడ్డుపడేది మంద కృష్ణమాదిగే

- మాదిగలకొచ్చే ప్రయోజనాలకు అడ్డుపడితే జాతి క్షమించదు
- జాతినీ, అంబేద్కర్ వాదాన్ని మనువాదులకు తాకట్టుపెట్టే కుట్ర
- వర్గీకరణ చేసి చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి గత 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలతో ఉద్యమం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వర్గీకరణ పైన మాదిగలో తీవ్రమైనటువంటి అసహనం, అనుమానం వ్యక్తమవుతుంది. మాదిగలు చాలా నైరాశ్యంలో ఉన్నారు. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగే. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ప్రారంభం ఆయనే, నేడు అడ్డుపడేది ఆయనే అని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారన్నారు. వర్గీకరణ పై శాస్త్రీయబద్ధంగా జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ వేసి ఫిబ్రవరి 4న ఆమోదం చేశారు. దానిని చట్టం చేయాలి చట్టం చేస్తే వర్గీకరణ ఉద్యమం పరిసమాప్తమవుతుంది. అయితే తనకు ఇక పని ఉండదని, తన పని ముగిసిపోతుందని, తన కార్యకర్తలకు పనికి ఆహార పథకం ఉండదని ఆ బాధలో కృష్ణ మాదిగ తిరుగుతున్నాడన్నారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు ప్రారంభించిన ఉద్యమానికి తానే అడ్డుపడుతూ వర్గీకరణ ఉద్యమానికి నేడు విలన్‌గా కృష్ణ మాదిగ నిలిచాడు. జీవితాంతం వర్గీకరణ ఉద్యమం సాగాలని జాతిని, అంబేద్కర్ వాదాన్ని అగ్రకులాలకు, మనువాదకు తాకట్టుపెట్టే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఏడు శాతం అయితే మాదిగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది తొమ్మిది శాతం ఇచ్చాడన్నారు. కృష్ణ మాదిగ ముఖ్యమంత్రిని కలిసేటప్పుడు మాదిగ మేధావులు కళాకారులను ఎందుకు తీసుకు పోలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓట్లు వేయమని చెప్పిన నీవు బిజెపి మాదిగలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్లో చట్టం ఎందుకు చేయలేదో చెప్పాలని విమర్శించారు. నేడు మాలలతో కలిసి కూడా వర్గీకరణను ఆపే కుట్ర మందకృష్ణ మాదిగ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని కృష్ణ మాదిగ కుట్ర పూరిత ఉద్యమాన్ని నమ్మొద్దని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీలో వర్గీకరణను చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి :**
వర్గీకరణ ఉద్యమం ముగిసింది. మాదిగ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మందకృష్ణ మాదిగ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామని ఇకనైనా మాదిగ జాతి మేలు కోసం ఇతర సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు ఉద్యమాన్ని నడిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.




## 24న షిఫా హాస్పిటల్‌లో ఉచిత మేగా మెడికల్ క్యాంపు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఈనెల 24వ తేదీన ఎన్ ఎస్ టి రోడ్డు , కృష్ణవేణి మెస్ , భక్త రామదాసు కళాక్షేత్రం దగ్గర గల షిఫా హాస్పిటల్ లో ఉచిత మే గా మెడికల్ క్యాంప్ ను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ అస్మా శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. షిఫా హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా మెడికల్ క్యాంప్ తలపెట్టామని పేర్కొన్నారు. ఆర్థో, గైనిక్, ఎండి.ఫిజీషియన్... ఓపీ, 2,500 విలువగల బి ఎండి, ఎముకల సాంద్రత పరీక్ష, అర్థో, గైనిక్, యండి. పిజిషన్, రక్త పరీక్షలు, ఎక్స్ రే,తో పాటు డాక్టర్ల సూచన మేరకు అన్ని పూర్తిగా ఉచితంగా అందజేస్తామ న్నారు. ప్రస్తుతం తమ ఆసుపత్రిలో ఒక ఓపీతో ముగ్గురు డాక్టర్లను సంప్రదించవచ్చని, ఈ చదవకాశం ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి వచ్చే మార్చి నెల 31వ తేదీ వరకు ఉంటుందని ప్రకటించారు. కాబట్టి ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు.

## సర్వజ్ఞ విద్యార్థుల ఒలింపియాడ్ విజయకేతం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మంలోని వీడివోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలకు చెందిన విద్యార్థులు తము ప్రతిభను కనబరచి ఒలింపియాడ్ పరీక్షలో ఘనవిజయం సాధించారు. టిఇఓఎఫ్ ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ వారు నిర్వహించిన పరీక్షలో రెండు వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో సర్వజ్ఞ పాఠశాల 3వ తరగతి చెందిన కే. జయదేవ్ చౌహాన్ సైన్స్ ఒలింపియాడ్ లో జిల్లా ప్రథమ స్థాయి మరియు 6వ తరగతి చెందిన ఎమ్.అక్షయ్ రుత్విక్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఈ విజయం సర్వజ్ఞ కి ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఆటపాటలతో పాటు విద్యలోను సర్వజ్ఞ గల ప్రత్యేకతను ఎల్లప్పుడూ చాటుకుంటుంది అన్నారు. అలాగే డైరెక్టర్ కే. నీలిమ మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడంలో సర్వజ్ఞ ముందడుగులో ఉంటుంది అన్నారు. స్థానిక వీడివోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాల పరిమితమైన విద్యార్థులతో అత్యాధునిక వసతులతో, నాణ్యమైన విద్యనందిస్తూ ఖమ్మం జిల్లాకే తలమానికంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పవిత్ర,ఉపాధ్యాయులు విద్యార్థులకి అభినందనలు తెలియజేశారు.

## నేడు వెల్టూర్ గ్రామానికి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రులు రాక



**వనపర్తి తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి నేడు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు లు విచ్చేయున్నట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్టూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేయుటకు శనివారం వారు విచ్చేస్తున్నారని జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. గ్రామానికి ఎమ్మెల్యే మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా... కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ



-పెనుబల్లి మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పర్యటన
-ఈ- పాస్ ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ- పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎడ్ల బంజార గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సర్వజ్ఞ విద్యార్థుల ఒలింపియాడ్ విజయకేతం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
ఖమ్మంలోని వీడివోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలకు చెందిన విద్యార్థులు తము ప్రతిభను కనబరచి ఒలింపియాడ్ పరీక్షలో ఘనవిజయం సాధించారు. టిఇఓఎఫ్ ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ వారు నిర్వహించిన పరీక్షలో రెండు వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో సర్వజ్ఞ పాఠశాల 3వ తరగతి చెందిన కే. జయదేవ్ చౌహాన్ సైన్స్ ఒలింపియాడ్‌లో జిల్లా ప్రథమ స్థాయి 6వ తరగతి చెందిన ఎమ్.అక్షయ్ రుత్విక్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఈ విజయం సర్వజ్ఞకి ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఆటపాటలతో పాటు విద్యలోను సర్వజ్ఞ గల ప్రత్యేకతను ఎల్లప్పుడూ చాటుకుంటుంది అన్నారు. అలాగే డైరెక్టర్ కే. నీలిమ మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడంలో సర్వజ్ఞ ముందడుగులో ఉంటుంది అన్నారు. స్థానిక వీడివోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాల పరిమితమైన విద్యార్థులతో అత్యాధునిక వసతులతో, నాణ్యమైన విద్యనందిస్తూ ఖమ్మం జిల్లాకే తలమానికంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పవిత్ర ఉపాధ్యాయులు విద్యార్థులకి అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ జన సమితి ఖమ్మం నగర కమిటీ ఎన్నిక

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం నగరం ఖానాపురం హవేలీలో నిన్న తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు ఆధ్వర్యంలో ఖమ్మం నగర కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం నగర అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమకారుడు బెల్లంకొండ నాగేశ్వరరావు కార్యదర్శిగా షేక్ మహ్మద్ పాషా ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 60 డివిజన్లలో కమిటీలు ఏర్పాటుచేసి తెలంగాణ జన సమితి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి పదవులు అప్పగించిన జిల్లా ఇన్చార్జ్ గోపగాని శంకర్రావుకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరరామ్ సార్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## క్రికెట్ క్రీడలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేయండి..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నేటి యువత క్రికెట్ క్రీడలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేసినపుడే మీయొక్క గ్రామం కూడా గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడలకు ప్రాధాన్యత పెడుతుందని ప్రముఖ చెవి, ముక్కు, గొంతు, వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్నమెంట్ 17వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని ఆయన ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా ఆడే విధంగా యువత కృషి చేయాలని ఆయన అభిలషించారు... ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని, యువత క్రికెట్, ఇతర జాతీయ స్తాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని ఆయన ఉద్ఘాటించారు. క్రీడాస్ఫూర్తితో ఆడుతూ.. పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు.. ఖమ్మం అర్బన్, తల్లాడ, నేలకొండ పల్లి , కొత్తగూడెం రూరల్, మ్యాచ్‌లను ఆయన ప్రారంభించారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, పుష్పగుచ్ఛస్త్ర అందజేసి స్వాగతం పలికారు.



గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు.. తెలగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో సిద్దు, నాగేశ్వరరావు జావేదు ఇబ్రహీం, వెంకటేష్, యువ అంపైర్లు తదితరులు పాల్గొన్నారు..

**క్రీడా పోటీల వివరాలు..**
సెమిఫైనల్‌కు చేరిన కల్లూరు,నేలకొండపల్లి, మణుగూరు, ఖమ్మం అర్బన్ జట్లు..

## అంతుచిక్కని వ్యాధి..!

మొదటిపేజీ తరువాయి
టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించాం. కేవలం మూడు రోజుల్లోనే 2500 కోళ్లు మరణించాయి’ అని ఆయన చెప్పారు.‘కొన్నూర్‌లోని శివకే శవులుకు చెందిన ప్రైమరీ ఫామ్‌లో ఈ కోళ్ల మరణాలు జరిగాయి. ఆ ఫామ్ మొత్తం కెపాసిటీ 5,500 కోళ్లు. వాటిలో ఈ నెల 16న 117 కోళ్లు, 17న 300 కోళ్లు, 18న మిగతా కోళ్లు మరణించాయి. దాంతో తాము ఈ నెల 19న కొన్నూర్‌కు వెళ్లి, శాంపిల్స్ సేకరించి, టెస్టింగ్ కోసం పంపి ంచాం’ అని వెంకటేశ్వర్ తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కండి

-19వ వర్ధంతి సభలో సిపిఐ నేత బాగం
-నివాళులర్పించిన మాజీ మంత్రి అజయ్కుమార్, పువ్వాడ నాగేశ్వరరావు, సురేష్ తదితరులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

దివంగత కమ్యూనిస్టు నేత పువ్వాడ ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా సమాజ మార్పు కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు పువ్వాడ ఉదయ్కుమార్ అని ఆయన తెలిపారు. పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్లో స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు.

ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ -విద్యార్థి దశ నుంచి వామపక్ష భావాజలంతో ఉదయ్కుమార్ పనిచేశారని ఖమ్మం నగరంలో పేదల నివాస స్థలాల కోసం ఆయన సాగించిన పోరాటం అజరామరమన్నారు. నిర్బంధాలకు సైతం వెనకాడకుండా వేలాది మంది నిరుపేదల గూడు కోసం అనేక పోరాటాలకు నేతృత్వం -వహించారన్నారు. సజామం పట్ల అవగాహన కలిగి అభ్యుదయ భావజాలంతో పనిచేసిన ఉదయ్కుమార్ ధన్యుడన్నారు. సమాజాన్ని పాలక వర్గాలు మతం, కులం పేర విభజన చేయాలని చూస్తున్నాయని ఇటువంటి పరిస్థితులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఆశయ సాధన కోసం ఉదయ్కుమార్ తుది శ్వాస వరకు పనిచేశారో ఆ ఆశయ సాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ నాయకులు పోటు పూర్ణ, సిపిఐ కార్యాలయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఆటో వర్కర్లకు దుస్తుల పంపిణీ :**

పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతిని పురస్కరించుకుని ఆటో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, మమత సంస్థల డైరెక్టర్ డాక్టర్ నరేన్ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఉదయ్కు మార్ పేదల అభ్యున్నతి కోసం తుదిశ్వాస వరకు పనిచేశారని గుర్తు చేశారు. పేదల అభ్యున్నతి కోసం పాలక వర్గాలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నివాళులర్పించిన మాజీ మంత్రి అజయ్ :**

పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతి సందర్భంగా స్థానిక మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్ వద్ద అజయ్కుమార్ ఉదయ్కుమార్ స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ సదాశయంతో పనిచేసిన ఉదయ్కుమార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు.

తుదిశ్వాస వరకు పేదల పక్షాన పోరాటాలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మహ్మద్ సలాం, ఏనుగు గాంధీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ నగర్ :**

వైఎస్ఆర్ నగర్ పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి సిపిఐ నాయకులు, ఆటో కార్మికులు -పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం

-అంగరంగ వైభవంగా కాంగ్రెస్ నాయకులు గుర్రపు యాదగిరి కూతురి వివాహం
-హాజరైన చిల్పూర్ దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**

మండలంలోని పళ్ళగుట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు యాదగిరి కూతురు శివాని,ప్రణయ్ ల వివాహం స్టేషన్ ఘనపూర్ లోని ఈఆర్ఎల్ గార్డెన్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి నూతన వధువరులకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి,చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుర్రపు యాదగిరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు చిర్ర నాగరాజు, సుధాకర్,రత్నాకర్ రెడ్డి, ఆనందం,చేరాలు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శివ భక్తులకు మజ్జిగ, అన్నదానం, త్రాగునీరు పంపిణీ



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

శివ దీక్ష శివమాల వేసుకుని 41రోజులు నియమ నిష్టలత దీక్ష పూర్తి చేసుకుని వందల కిలోమీటర్స్ నడుచుకుంటూ వస్తున్న స్వాములకు, నల్లమల్ల ఫారెస్ట్ వటువర్లపల్లి మల్లెలతీర్థం దగ్గర, శివ దీక్ష పాదయాత్ర చేస్తున్న స్వాములకు వరుసగా గత 5 సంవత్సరాల నుంచి మజ్జిగ, కూల్ వాటర్, అన్నదానం, పంపిణీ కార్యక్రమం చేస్తు న్నారు. వనపర్తి , అచ్చంపేట వాసులు. ఈ కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర హెూండా షో రూమ్, వనపర్తి శివ భక్తులు. నందిమల్ల త్రినాథ్ అడ్వకేట్, నందిమల్ల చంద్రమౌళి మరియు, హెూం డా షోరూం యాజమాన్యం రాఘవేందర్ రెడ్డి, దినే ష్ కార్తీక్, కిష్టయ్య గౌడ్, డ్రైవర్ మహేష్, అంజి, వెం కటేష్, జస్వంత్, ఇతరులు పాల్గొని శివ స్వాము లకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ 2,000 ప్యాడ్లు పంపిణీ చేశారు. సత్తుపల్లి విద్యాభారతి కళాశాల ఆధ్వర్యంలో సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టా దయానంద్, విద్యాభారతి కళాశాల చైర్మన్ లింగారెడ్డి, కె.పి.ఆర్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, తోట సుజాల రాణి, పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, ఉడతనేని అప్పారావు, కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు



## జనక్ ప్రసాద్‌పై బీఎంఎస్ ఆరోపణలను ఖండించిన ఐఎన్టీయూసీ

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

బీఎంఎస్ నాయకులు జనక్ ప్రసాద్‌పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ స్పందించారు. శుక్రవారం సత్తుపల్లిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న జనక్ ప్రసాద్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి" అని బీఎంఎస్ నాయకులకు సూచించారు. ఫిబ్రవరి 12న జరిగిన ఏబీకేఎంఎస్ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో సీఎంపీఎఫ్ నిధుల అవకతవకలపై బీఎంఎస్ లక్ష్మారెడ్డి చేసిన ఆరోపణలను గుర్తు చేస్తూ, "ఈ వ్యవహారంపై 2019 నుండి బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఇప్పటివరకు సీబీఐ దర్యాప్తు ఎందుకు జరపలేదు?" అని రజాక్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణికి బకాయిల గురించి మాట్లాడే ముందు, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినది అని తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల పెంపు కోసం జనక్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్‌గా అనిర్విచ్చిన్నంగా కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 1.25 కోట్ల మంది కార్మికుల వేతనాలు పెరుగనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో లాభాల వాటా నుంచి రూ. 5,000 కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఘనత అని గుర్తుచేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు తర్వాత కార్మికుల కోసం అనేక హామీలు నెరవేరుస్తున్నామని, కోటి రూపాయల ప్రమాద బీమా, నూతన బొగ్గు గనుల ప్రారంభం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు, కొత్త నియామకాలు, పెండింగ్ వయోపరిమితి పెంపు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, బీసీ లైసెన్స్ ఆఫీసర్ నియామకం, కాంట్రాక్ట్ కార్మికుల 40 లక్షల ప్రమాద బీమా తదితర అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. త్వరలోనే కార్మికుల సొంతింటి కల, పెర్క్స్‌పై ఆదాయపన్ను మాఫీ హామీలు నెరవేర్చేందుకు ఐఎన్టీయూసీ జాతీయ నాయకత్వం కృషి చేస్తుందని రజాక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు గౌస్, చెన్నకేశవరావు, తీగల క్రాంతి కుమార్, సీతారామరాజు, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, సురేష్, ఐవి రెడ్డి, చాంద్, రఫీ, రామచందర్, యాకూబ్, మోహన్, మురళి, నాగేందర్, శ్రీధర్, బాలకృష్ణ, రాము, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డివిజన్ ఆయిల్ ఫెడ్ అధికారి బాలకృష్ణ సస్పెండ్

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

అనుమతి లేకుండా 80 వేల ఆఫ్-టైప్ ఆయిల్ పామ్ మొక్కలను ధ్వంసం చేసిన ఘటనపై విచారణ అనంతరం సత్తుపల్లి డివిజన్ ఆయిల్ ఫెడ్ అధికారి బాలకృష్ణను సస్పెండ్ చేస్తూ తెలంగాణ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమైక్య లిమిటెడ్ (టీజీ ఆయిల్ ఫెడ్) మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాష ఉత్తర్వులు జారీ చేశారు. సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో ఈ ఘటన జరగగా, విచారణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టమైనట్లు తేలింది. దీనిపై సంబంధిత అధికారులపై మరిన్ని చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం



చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం బాధితుల గోడు పట్టదా?






**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం, లోపభూయిష్ట అనుమతుల కారణంగా నాసిరకంగా నిర్మించిన సైలో బంకర్ కేవలం రెండు సంవత్సరాలే నడిచి దెబ్బతినింది. దీంతో బయలుదేరిన దుమ్ము, ధూళి కారణంగా కిష్టారం అంబేద్కర్ కాలనీవాసులు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి 12 రోజులుగా స్థానికులు నిరవధిక నిరసన కొనసాగిస్తున్నారు. ఈ నిరసన శిబిరాన్ని సందర్శించిన పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, "జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కిష్టారం ప్రజల గోడు పట్టదా? 51% వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం వల్లే ప్రజలు ఇంత నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. తక్షణమే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి లేదా సైలో బంకర్‌ను మరొక ప్రాంతానికి తరలించాలి. లేకపోతే, సంబంధిత అధికారులపై విచారణ జరిపి, కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దీనిపై చర్యలు తీసుకోకపోతే, సింగరేణి యాజమాన్యాన్ని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు తీసుకెళ్తాం" అని హెచ్చరించారు. అంతేగాక, రైతుల భూములు సేకరించి నష్టపరిహారం ఇవ్వని అంశం కూడా తమ దృష్టికి వచ్చిందని, దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని పొంగులేటి డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ విషయాన్ని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, సన్నె ఉదయ్ ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్ రావు, సత్తుపల్లి రూరల్ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ్, నున్న రవి, నెల్లూరు కోటేశ్వరరావు, రాంబాబు రఘునాథరెడ్డి, నల్లమోతు నాని, వినయ్, బాలకృష్ణ రెడ్డి, శాలి శివ, బొర్రా నరసింహారావు, వసంతరావు, పాలనగా సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో కొలువై ఉన్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మార్చి ఒకటి నుండి నాలుగో తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ సింగరేణి ఉద్యోగులను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో జరిగిన బ్రహ్మోత్సవాల నిర్వహణ,ఆర్థిక సహకారం ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులనుద్దేశించి మాట్లాడారు. మణుగూరు ఏరియా ఉద్యోగుల సింగరేణి యాజమాన్యం మరియు భక్తుల సహకారంతో పివి కాలనీలో నిర్మించుకున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల, కాంట్రాక్ట్ కార్మికుల భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్విఘ్నంగా జరుపుకుంటున్నామని స్వామివారి కరుణ కటాక్షాలతో జరుగునున్న బ్రహ్మోత్సవాల నిర్వాణకు ఆర్థికంగా సహకరించాలని లోక కళ్యాణార్థం కన్నుల పండువగా, రంగ రంగ వైభవంగా ఎంతో ఘనంగా జరగనున్న బ్రహ్మోత్సవాలలో కుల మతాలకతీతంగా కుటుంబ సభ్యులతో అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని చివరి రోజున జరిగే అన్నప్రసాద కార్యక్రమంలో కూడా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపురం భూగ ర్భ గని ఎస్ఓయం పి నరసింహారావు, అడిషనల్ మేనేజర్ ఆర్ మధు బాబు, పీకే ఓసి రక్షణ అధికారి ఎం లింగ బాబు, కార్మిక సంఘాల నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, పి రామకృష్ణ, నాగేల్లి వెంకట్, కట్కోజుల శ్రీనివాస్, యస్ డినాసర్ పాషా,సంక్షేమ అధికారులు నరేష్, కె అరుణ్ తేజ,సర్వేయర్ రాజేశ్వరరావు, టివైఎస్‌సి ఆ సైదులు, ట్రైనీ అండర్ మేనేజర్లు కుంచపు భార్గవి, నవ్య, మైనింగ్ స్టాప్,సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.





## ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన
# ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు:** జిల్లాలోని ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సందర్శించారు. అక్కడి పరిస్థితులను సమీక్షించి, పోలీస్ అధికారులతో స్థానిక ప్రజల సమస్యల గురించి మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను నిరంతరం గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.నిషేధిత మావోయిస్టు కదలికలపై అప్రమత్తంగా ఉండి, అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలను కాపాడేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం స్టేషన్‌లోని పోలీసు సిబ్బందితో సమావేశమై, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ సురేష్, ఎస్సై రతీష్, టిఎస్ఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని
# ఆకస్మికంగా తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు:** బూర్గంపాడు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి బస చేశారు. వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య, రికార్డులు పరిశీలించి, భోజన నాణ్యతను తనిఖీ చేశారు.విద్యార్థులకు వండిన భోజనాన్ని స్వయంగా పరీక్షిం చి, టీచర్లు, మెస్ కమిటీ అభిప్రాయాలు తెలుసుకున్నారు. బియ్యం నిల్వలు, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి, బియ్యంలో పురుగుల సమస్య లేదని నిర్వాహకులు తెలిపారు. నిల్వ కూరగాయలు, మరుగుదొడ్లు, పడక ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రోజు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.స్టడీ అవర్ సందర్శనలో విద్యార్థులకు గణి త ప్రశ్నలు అడిగి, బోర్డుపై రాయిం చారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విధానం, భవిష్యత్ లక్ష్యాల గురించి వారితో చర్చించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఇష్టంగా చదవాలని, వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు భవిష్యత్తుకు కీలకమైనదని, లక్ష్యసాధనలో పట్టుదల అవసరమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, హాస్టల్ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు అందుకున్న శివకుమార్ యాదవ్




**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు:** సామాజిక సేవలో విశేషంగా సేవలు అందిస్తున్న “మేము సైతం మీ కోసం” ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్‌కు 2025 బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు లభించింది.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆకలితో అలమటించే వారికి అన్నదానం, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం, ఆపదలో ఉన్నవారికి సహాయం వంటి సేవలు అందించినందుకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన నేషనల్ అవార్డు ఫంక్షన్‌లో గజమాలతో ఘనంగా సత్కరించి శివకుమార్ యాదవ్‌కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ ఒక్కలభరణం కృష్ణమోహన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల మలాద్రి, సినీ నటుడు నరేష్, గాయకుడు అర్జున్, మేము సైతం మీ కోసం ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 26 న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం



**హనుమకొండ, ఫిబ్రవరి 21, న్యూస్ 10 :** ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో ఈనెల 26 నిర్వహించనున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ ను వరంగల్ లోని ఓ హెూటల్ లో ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎన్ఐటీ ప్రొఫెసర్ పాండు రంగారావు, యాంకర్ పల్లె రాములు తో కలిసి విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ...మన గత వైభవం తెలిసినప్పుడే మన భవిష్యత్ గమ్యాన్ని చేరుకోగలమని, కాబట్టి, ఓరుగల్లు గడ్డ మీద పుట్టిన ప్రతీ పౌరుడు మన ప్రాంత విశిష్ఠత, ఔన్నత్యం తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగానే ప్రతీ ఏడు మన ఓరుగల్లు వైభవాన్ని, ఆధ్యాత్మిక సాంస్కృతిక కళా వైభవాన్ని చాటుతూ ఎంతో వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు...వివిధ రంగాల్లో ప్రతిభను కనపర్చిన, సేవలందించిన ప్రతిభావంతులకు, మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుతున్న వారికి ప్రతీ ఏడు లాగే ఈ ఏడాది కూడా కాకతీయ పురస్కారం ప్రధానం చేసి, సత్కరించుకోవడం జరుగుతుందన్నారు... ఈ ఏడాది చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్, ఇస్కాన్ స్వామి జీ శ్రీ స్వామి ప్రణవానంద దాస్, శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గార్లచే ప్రవచనాలు.,చిందు యక్షగాన కళాకారులు పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య గారు, ప్రముఖ గేయ రచయిత, కవి, దేశపతి శ్రీనివాస్, అనంత శ్రీ రాం లచే తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం సందేశాలు ఉంటాయి. అలాగే జాగరణ లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, పేరణి శివతాండవం, సహస్ర లింగార్చన, సప్త హారతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఓరుగల్లు ప్రజలు తమ ఇంట్లో కార్యక్రమంగా భావిస్తున్నారు. కాబట్టే ఇంతలా విజయవంతం అవుతుందని, ఈ ఏడాది కూడా పెద్దయెత్తున తరలివచ్చి జాగరణలో పాల్గొని మహా శివరాత్రి పర్వదిన సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించాలని పిలుపునిచ్చారు.ప్రొ. పాండు రంగారావు మాట్లాడుతూ...ఓరుగల్లు కేంద్రంగా ఇంతటి వైభవమైన కార్యక్రమం నిర్వహించడం, దాంట్లో నేను భాగస్వామిని అవ్వడం నిజంగా చాలా ఆనందంగా ఉందని అన్నారు.రాకేష్ రెడ్డి రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ ఓరుగల్లు సాంస్కృతిక వైభవాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, భవిష్యత్ తరాలకు అవగాన కల్పించడం లో ముందుంటున్నారని అన్నారు. రామప్ప ఆలయం కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు.ఆ ఆలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించడానికి నాకు దక్కిన ఆ అవకాశాన్ని పరమ శివుడు ప్రసాదించిన వరంగా భావిస్తున్నానని,కాకతీయుల కళా వైభవాన్ని ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం కోసం చేస్తున్న కృషి అమోఘం అన్నారు.పల్లె రాములు మాట్లాడుతూ మన ఓరుగల్లు లో పుట్టడమే మనందరి అదృష్టం.మన ప్రాంత గొప్పదనాన్ని ఇండస్ ఫౌండేషన్ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం ద్వారా దేశ వ్యాప్తంగా మార్మోగిస్తుందని అన్నారు.ఇంతటి గొప్ప కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములను చేసినందుకు రాకేష్ రెడ్డి కి, ఇండస్ ఫౌండేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ నెల 26 హయగ్రీవ చారి గ్రౌండ్స్ లో నిర్వహించే మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం లో నేను సైతం పాల్గొని జాగరణ లో, అందరిని అలరిస్తానని, ఓరుగల్లు ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవి నాయక్, కార్యక్రమ కోఆర్డినేటర్ లు అభిషేక్, దీపక్, వద్దిరాజు విక్రమ్, పుష్ప, డాక్టర్ కొమురన్న, బోడ విజయ్, శానబోయిన రాజ్ కుమార్, నరేష్, కృష్ణమూర్తి, కొడారి రవి, కంది యాదగిరి, రాజ పోశాలు, యశ్వంత్, శివ, రోహిత్, సుమన్ గౌడ్ లు పాల్గొన్నారు.

# మా ప్రభుత్వంలో మహిళలకే ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారని చెప్పుకొచ్చారు. 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశామని గుర్తుచేశారు. వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి ఇచ్చామన్నారు. త్వరలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏడాదికి రెండు చీరలు కానుకగా ఇవ్వనున్నామని ప్రకటించారు. సొంత ఆడబిడ్డలకు అందించినట్లు నాణ్యమైన చీరలను అందించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రూరల్, అర్బన్ అనే తేడా లేదు.. తెలంగాణలో మహిళలంతా ఒక్కటే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకుందామని తెలిపారు. మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. నిధులు తాము ఇస్తాం.. నిర్వహణ మీరు చేయాలని అన్నారు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడిని కూడా అలాగే నిర్వహించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసుపై
# కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

న్యాయస్థానం పేర్కొంది. ఫిర్యాదుదారుడు చనిపోయినా కూడా కేసును కొనసాగించవచ్చని పీపీ వాదనలు వినిపించారు. ఇందులో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, కొంత గడువు ఇస్తే సుప్రీంకోర్టు జెడ్జిమెంట్‌ను న్యాయస్థానం ముందు పెడతామని పీపీ తెలిపారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. తదుపరి విచారణలో ఇరువరి వాదనలు విన్న తరువాత కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది అనేదానిపై సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# అవినీతికి పెద్దపీట వేశారు..

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో అరాచక శక్తులు
# రాజ్యమేలుతున్నాయి

మొదటి పేజీ తరువాయి

ఇరికించాలని రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డిని హామీలపై ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావుపై కక్ష గట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నందుకు మానకొండూరు పీఎస్‌లో కేసు పెట్టారు. యాదాద్రిలో రేవంత్ రుణ మాఫీ ఒట్టు పెట్టి మాట నిలుపుకోనందుకు హరీష్ రావు ప్రశ్నిస్తే అక్కడ కూడా కేసు పెట్టారు. ఇలా చిన్న చిన్న అంశాల్లో హరీశ్‌రావుపై కేసులు పెడుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు రేవంత్ అడుగులకు మడుగులొత్తుతున్నారు. పంజాగుట్ట కేసులో హరీశ్‌రావు దగ్గర కేవలం మూడు నెలలు పనిచేసిన వంశీని డీసీపీ చేసిన టార్చర్ అంతా ఇంతా కాదు. హరీశ్ రావు పేరు చెప్పాలని లేదంటే చంపేస్తామని డీసీపీ విజయ్ కుమార్ బెదిరించారు. నేను కూడా ఐపీఎస్ అధికారిగా పని చేశాను. సీఎంలు ఒత్తిడి చేసినంత మాత్రాన ఐపీఎస్ అధికారి పక్షపాతంతో వ్యవహరిస్తారా..? ఒత్తిడికి తలొగ్గలేమని చెప్పి విజయ్ కుమార్ లాంటి వాళ్ళు ఉద్యోగాలను వదిలివేయడం మంచిది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.చక్రధర్‌పై రకరకాల కేసులు ఉన్నాయి. లైంగిక దాడి వంటి తీవ్ర నేరారోపణలు చక్రధర్‌పై ఉన్నాయి. 1900 మందిని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కేసు చక్రధర్‌పై ఉంది. కిడ్నాప్ కేసు కూడా చక్రధర్‌పై ఉంది. చక్రధర్ రేవంత్ ప్రోద్భలంతోనే హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు పెట్టారు. మొదట హైకోర్టులో రిట్ వేసి చక్రధర్ విత్ డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత పంజాగుట్టలో ఫిర్యాదు చేయగానే కొన్ని గంటల్లోనే హరీశ్‌రావుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి హరీశ్‌రావు, ఆయన అనుచరగణంపై పోలీసులు కక్ష గట్టి వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్పీ తెలిపారు.


తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# చరిత్ర సృష్టించిన కేరళ.. తొలిసారి రంజీ ఫైనల్లోకి !




**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

దేశవాళీ క్రికెట్ రంజీ ట్రోఫీ ఫైనల్లోకి కేరళ దాదాపు ప్రవేశం చింది. తొలి సెమీస్ మ్యాచ్‌లో ఇవాళ అయిదో రోజు ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో రెండు పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. దీంతో దాదాపు ఫైనల్లో అడుగుపెట్టే అవకాశాన్ని కేరళ కన్ఫర్మ్ చేసుకున్నది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేరళ 457 రన్స్ చేయగా, గుజరాత్ జట్టు 455 రన్స్‌కు ఆలౌటైంది. అయితే ఇవాళ అయిదో రోజు మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. చివరి రోజు కేరళ ఆధిక్యాన్ని దాటేందుకు గుజరాత్ మరో 28 పరుగులు చేయాల్సి ఉంది. గుజరాత్ వద్ద కేవలం మూడు వికెట్లు ఉన్నాయి. అయితే కేరళ స్పిన్నర్ ఆదిత్య సార్వతే.. మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో గుజరాత్ ఆధిక్యాన్ని సాధిస్తుందనుకున్న సమయంలో.. కేరళ స్పిన్నర్ ఆదిత్య ఆ జట్టుకు చెక్ పెట్టేశాడు. చివరి మూడు వికెట్లను అతనే తీసుకున్నాడు. కేవలం రెండు పరుగుల తేడాతో ఆధిక్యాన్ని కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కేరళ ఇప్పటికే 34 రన్స్ ఆధిక్యాన్ని సాధించింది. మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా కేరళ ఫైనల్ ఎంట్రీ ఖరారైనట్లే.రంజీ ట్రోఫీలో 68 ఏళ్ల తర్వాత కేరళ జట్టు తొలిసారి ఫైనల్లోకి ప్రవేశించింది. చాలా నాటకీయమైన రీతిలో ఫైనల్ ఎంట్రీ దక్కింది. క్వార్టర్స్ మ్యాచ్‌లో కూడా ఒక్క పరుగు లీడ్‌తో సెమీస్‌కు కేరళ ఎంటర్ అయ్యింది. జమ్మూకశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో.. కేరళ జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు ఆధిక్యాన్ని సాధించింది. అయితే మ్యాచ్ డ్రా కావడంతో.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా ఆ జట్టు సెమీస్‌లోకి ఎంటర్ అయ్యింది. విదర్భతో జరుగుతున్న రెండో సెమీస్ మ్యాచ్‌లో.. ముంబై రెండో ఇన్నింగ్స్‌లో 407 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగింది. అయితే ఇవాళ అయిదో రోజు కడపటి వార్తలు అందేసరికి ఆ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 208 రన్స్ చేసింది. మరో 50 ఓవర్లలో ముంబై 198 రన్స్ చేయాల్సి ఉంది. ఒకవేళ మ్యాచ్ ఓడితే.. ముంబై ఫైనల్ ఆశలు గల్లంతు అయినట్లే. ఒకవేళ మ్యాచ్ డ్రా అయినా.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా విదర్భ ఫైనల్లోకి వెళ్తుంది.





## కేఎల్ రాహుల్‌కు అరుదైన అవార్డు

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

చాంపియన్స్ ట్రోఫీ-2025 జర్నీని గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది టీమిండియా. తొలి పోరులో బంగ్లాదేశ్‌ను 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు ఈ విజయం టీమ్‌కు చాలా బూస్ట్ ఇస్తుందనే చెప్పాలి. బంగ్లాతో పోరులో భారత్ అన్ని విభాగాల్లోనూ అదరగొట్టడం శుభపరిణామమనే చెప్పాలి. అన్నింటికంటే కేఎల్ రాహుల్ టచ్‌లోకి రావడం మిడిలార్డర్‌కు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. అటు కీపింగ్‌లో క్యాచులతో మెరవడమే గాక బ్యాటింగ్‌లోనూ విలువైన రన్స్ జోడించి సత్తా చాటాడు రాహుల్. అందుకే అతడికి అరుదైన గౌరవం దక్కింది.పాత సంప్రదాయాన్ని మళ్లీ మొదలుపెట్టింది టీమిండియా. వన్డే ప్రపంచ కప్-2023, టీ20 వరల్డ్ కప్-2024 టైమ్‌లో బెస్ట్ ఫీల్డర్ మెడల్స్ అందజేస్తూ ఆటగాళ్లలో జోష్ నింపింది బీసీసీఐ. ఇప్పుడే ఇదే ఆనవాయితీని తాజా చాంపియన్స్ ట్రోఫీ-2025లోనూ కొనసాగిస్తోంది. ఈ టోర్నీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో క్వాలిటీ ఫీల్డింగ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చిన ప్లేయర్‌కు కోచ్ టి దిలీప్ మెడల్ అందించారు. విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్‌తో పాటు శుబ్‌మన్ గిల్ రేసులో నిలిచారు. అందులో రాహుల్ ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఎప్పటిలాగే బెస్ట్ ఫీల్డర్ ఎవరనే విషయాన్ని కాస్త వినూత్నంగా ప్రకటించింది బీసీసీఐ. దుబాయ్ స్టేడియంలోని బిగ్ స్క్రీన్ మీద కేఎల్ రాహుల్ ఫొటోను ప్రదర్శించి ఆశ్చర్యపరిచింది. దీంతో అతడికి ఇతర ఆటగాళ్లు అభినందనలు తెలియజే శారు. రాహుల్‌కు మెడల్ అందించాడు రవీంద్ర జడేజా. ఈ సమయంలో ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అద్భుతంగా ఫీల్డింగ్ చేశారు.. డోమ్ లైట్ల వెలుతురులో క్యాచులు అందుకోవడం చాలా కష్టమని అన్నాడు. వికెట్ల వెనుక కీపింగ్ చేయడం ఎప్పుడూ చాలెంజింగ్ విషయమని.. రాహుల్ లెగ్‌సైడ్ డైవింగ్ చేస్తూ చాలా బాగా ఫీల్డింగ్ చేశాడని మెచ్చుకున్నాడు.




## మొత్తానికి తప్పు సరిదిద్దుకున్నాడు

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

చాంపియన్స్ ట్రోఫీని టీమిండియా గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 228 పరుగుల టార్గెట్‌ను మరో 21 బంతులు ఉండగానే ఛేజ్ చేసేసింది. అటు బౌలర్లు, ఇటు బ్యాటర్లు కలసికట్టుగా రాణించడం, ఆరంభ మ్యాచ్‌లో గెలుపుతో అంతా సంబురాలు చేసుకుంటున్నారు. ఇదే జోరులో ఇతర మ్యాచుల్లోనూ నెగ్గి సెమీస్‌కు దూసుకెళ్లాలని కోరుకుంటున్నారు. ఈ తరుణంలో స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు బంపరాఫర్ ఇచ్చాడు సారథి రోహిత్. దాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. బంగ్లాతో మ్యాచ్‌లో రోహిత్ ఓ గోల్డెన్ చాన్స్ మిస్ చేశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో సులువైన క్యాచ్‌ను అతడు జారవిడిచాడు. అప్పటికే వరుసగా రెండు బంతుల్లో రెండు వికెట్లు పడగొట్టిన అక్షర్.. హిట్‌మ్యాన్ వల్ల తృటిలో హ్యాట్రిక్ అవకాశం కోల్పోయాడు. దీంతో మ్యాచ్ తర్వాత అతడికి సారీ చెప్పాడు. అంతేకాదు.. అక్షర్‌కు డిన్నర్ ఆఫర్ చేశాడు రోహిత్. 'అది ఈజీ క్యాచ్. దాన్ని పట్టుకోవాల్సింది. స్లిప్స్‌లో రెడీగా ఉన్నా. కానీ చాన్స్ మిస్ అయింది. హ్యాట్రిక్ దూరం చేసినందుకు అక్షర్‌కు క్షమాపణలు చెబుతున్నా. అతడ్ని డిన్నర్‌కు తీసుకెళ్తా' అని రోహిత్ చెప్పుకొచ్చాడు. కాగా, బంగ్లాతో మ్యాచ్‌లో 9 ఓవర్లు వేసిన అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశాడు. బంతితో ఆకట్టుకున్నా బ్యాట్‌తో మాత్రం ఫెయిల్ అయ్యాడు. 12 బంతుల్లో 8 పరుగులు చేసి ఔట్ అయ్యాడు.

## రంజీ ట్రోఫీలో కేరళ సంచలనం..




**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

రంజీ ట్రోఫీ 2024-25లో కేరళ సంచలనం సృష్టించింది. 68 ఏళ్లలో తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది కేరళ. ఫేవరెట్లలో ఒకటైన గుజరాత్ టీమ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో కేరళ 2 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించి ఫైనల్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 457 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 455 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కేరళ 4 వికెట్లకు 114 పరుగులు చేసింది. కేరళ-గుజరాత్ మ్యాచ్‌లో రిజల్ట్ రావడం అసాధ్యంగా మారడంతో రూల్స్ కీలకంగా మారాయి. రంజీల్లో మ్యాచ్ డ్రాగా ముగిసిన పక్షంలో మొదటి ఇన్నింగ్స్‌లో లీడ్ సాధించిన టీమ్‌ను విన్నర్‌గా అనౌన్స్ చేస్తారు. తాజా మ్యాచ్‌లో ఫలితం కష్టమవడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 2 పరుగులతో ఆధిక్యంలో ఉన్న కేరళను విజేతగా ప్రకటించారు. 68 ఏళ్ల కింద రంజీల్లో ఎంట్రీ ఇచ్చిన కేరళ జట్టు.. టోర్నీ తుదిపోరుకు అర్హత సాధించడం ఇదే ఫస్ట్ టైమ్ అని చెప్పాలి.

రంజీ ట్రోఫీ హిస్టరీలో ఒక జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో ఫైనల్‌కు చేరుకోవడం కూడా ఇదే మొదటిసారి. అలా ఎన్నో ఊహకందని ఫీట్లకు ఈ మ్యాచ్ వేదికగా నిలిచింది. మరోవైపు రెండో సెమీస్‌లో ముంబైకి షాకిచ్చిన విదర్భ.. ఫైనల్స్‌లో కేరళతో అమీతుమీ తేల్చుకోనుంది. మరి.. ఈ రెండు జట్లలో ఎవరు చాంపియన్‌గా నిలుస్తారో చూడాలి.

# రాహుల్ వల్ల తిట్లు తింటున్న హార్దిక్..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా చేయని తప్పుకు తిట్లు తింటున్నాడు. కేఎల్ రాహుల్ చేసిన పనితో హార్దిక్ చిక్కుల్లో పడ్డాడు. అతడ్ని చూసి నేర్చుకోమంటూ స్టార్ ఆల్‌రౌండర్‌కు కౌంటర్లు ఇస్తున్నారు నెటిజన్స్. అసలు ఏమైందో ఇప్పుడు చూద్దాం..చాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని ఘనంగా ఆరంభించింది టీమిండియా. బంగ్లాదేశ్‌తో దుబాయ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది రోహిత్ సేన. బ్యాటింగ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గర నుంచి వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్, స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ వరకు రాణించడం.. బౌలింగ్‌లో వెటరన్ పేసర్ మహ్మద్ షమి, స్పిన్నర్ అక్షర్ పటేల్ అదరగొట్టడంతో వార్‌ను వన్ సైడ్ చేసేసింది మెన్ ఇన్ బ్లూ. అయితే రాహుల్ చేసిన ఒక పని వల్ల ఇప్పుడంతా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను విమర్శిస్తున్నారు. బుద్ధి తెచ్చుకో అంటూ చేయని తప్పుకు అతడ్ని ట్రోల్ చేస్తున్నారు. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం..బంగ్లాతో మ్యాచ్‌లో గిల్ (101 నాటౌట్) సెంచరీతో చెలరేగాడు. అయితే ఒక దశలో అతడు శతకం మార్క్‌ను అందుకుంటాడా? లేదా? అనేది అనుమానంగా మారింది. భారత్ విజయానికి చేరువవడం, చేయాల్సిన పరుగులు తక్కువే ఉండటం, అవతల ఎండ్‌లో క్రీజులో ఉన్న కేఎల్ రాహుల్ (41 నాటౌట్) మంచి ఊపులో ఉండటంతో మూడంకెల మార్క్ చేరుకోవడం కష్టమే అనిపించింది. కానీ రాహుల్ హాఫ్ సెంచరీని త్యాగం చేసి గిల్ కోసం నెమ్మదిగా ఆడాడు. అతడికి ఎక్కువగా స్ట్రైకింగ్ ఇచ్చాడు. ఇప్పుడు ఇదే విషయం హార్దిక్‌ను చిక్కుల్లో పడేసింది. అప్పట్లో తిలక్ వర్మ హాఫ్ సెంచరీని చేరుకోకుండా పాండ్యా అడ్డుకున్న తీరును ఇప్పుడు నెటిజన్స్ గుర్తుచేస్తున్నారు. వెస్టిండీస్‌తో 2023లో జరిగిన టీ20 సిరీస్‌లో భారత్ గెలిచింది.




ఆ సిరీస్‌లోని ఓ మ్యాచ్‌లో తిలక్ వర్మ (49 నాటౌట్) హాఫ్ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో ఆగిపోయాడు. పాండ్యా (20 నాటౌట్) ఆఖర్లో సిక్స్ కొట్టి ఇన్నింగ్స్‌ను ముగించాడు. ఇంకా రెండు ఓవర్లు మిగిలి ఉన్నా తిలక్‌కు స్ట్రైక్ ఇవ్వకుండా పాండ్యా సిక్స్ కొట్టడంతో అంతా షాక్ అయ్యారు. అందుకే ఇప్పుడు అతడి తప్పిదాన్ని నెటిజన్స్ మళ్లీ గుర్తుచేస్తున్నారు. నిన్నటి మ్యాచ్‌లో రాహుల్ ప్లేస్‌లో పాండ్యా ఉండి ఉంటే పరిస్థితి విభిన్నంగా ఉండేదని కామెంట్స్ చేస్తున్నారు. అతడు అవతలి బ్యాటర్ గురించి పట్టించుకోడని దుయ్యబడుతున్నారు.


## ప్రతి విషయంలో ధనుష్‌ని

# గుర్తుచేశాడు

తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :

హీరో ధనుష్ మేనల్లుడు పవిష్ నారాయణ్ హీరోగా పరిచయం చేస్తూ తెరకెక్కించిన చిత్రం 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' ధనుష్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్, రమ్య రంగనాథన్ కీలక పాత్రధారులు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా ఈ సినిమాను కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. "ఇప్పుడే ఈ సినిమా చూశాను. చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావ భావాలు. వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది. టీమ్ అందరికీ అభినందనలు' అని ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఈ చిత్రాన్ని తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే పేరుతో విడుదలైంది. 'రాయన్' తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రమిది. తెలుగులోనూ పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.





## 'హరిహరవీరమల్లు' సాంగ్ ప్రోమో

తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్‌లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్ తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ రాహుల్ సిప్లిగంజ్ , రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. డఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.

# మేనల్లుడు హీరో .. సినిమా ఎలా ఉందంటే..?

విడుదల తేది: 21-2-2024

నటీనటులు: పవీష్ నారాయణ్, అనికా సురేంద్రన్, ప్రియా ప్రకాశ్ వారియర్, మాథ్యూ థోమస్, వెంకటేశ్ మీనన్, రబియా ఖాటూన్, రమ్యా రంగనాథన్, ఆడుకాలమ్ నరేన్, శరణ్య, ఆర్ శరత్‌కుమార్, ప్రియాంక మోహన్ తదితరులు.

సాంకేతిక నిపుణులు

కెమెరా: లియోన్ బ్రిటో

సంగీతం:జీవీ ప్రకాశ్‌కుమార్

ఎడిటింగ్: ప్రసన్న జీకే

నిర్మాతలు: ధనుష్‌బీ కస్తూరి రాజా, విజయలక్ష్మీ కస్తూరి

దర్శకత్వం: ధనుష్(






తమిళ నటుడు ధనుష్ మల్టీ టాలెంటెడ్ పర్సన్. నటుడిగానే కాకుండా, గాయకుడిగా, దర్శకుడిగా నిరూపించుకున్నారు. గత ఏడాది రాయన్ చిత్రానికి దర్శకత్వం వహించి సూపర్‌హిట్ అందుకున్నారు. తాజాగా ఆయన దర్శకత్వం వహించిన చిత్రం 'జాబిలమ్మ నీకు అంత కోపమా'. ఆయన మేనల్లుడు పవిష్ నారాయణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఆయన చేసిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు నెట్టింట హల్‌చల్ చేశాయి. ట్రైలర్‌లో ౖజాలీగా రండి.. జాలీగా వెళ్లండి' అని ధనుష్ చెప్పిన డైలాగ్ సినిమాపై మరింత ఆసక్తి పెంచింది. మరీ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంది అన్నది చూద్దాం.

కథ:

ప్రభు (పవిష్) ఒక చెఫ్. ఇంట్లో అతనికి పెళ్లి సంబంధాలు చూస్తారు. అప్పటికే నీలా (అనికా సురేంద్రన్)తో అతనికి బ్రేకప్ అవుతుంది. తదుపరి పెళ్లి చూపుల్లో అమ్మాయి (ప్రియా ప్రకాష్ వారియర్)ని చూసి ప్రభు షాక్ అవుతాడు. ఇద్దరూ చిన్నప్పుడు క్లాస్‌మేట్స్. వారం రోజులు జర్నీ చేశాక పెళ్లి మీద నిర్ణయం తీసుకోవాలనుకుంటారు. అయితే నీలా పెళ్లి పత్రిక చూసి ప్రభు డీలా పడతాడు. తన ఫ్రెండ్ అడగగా నీలా కథతో ప్రేమకథ, బ్రేకప్ గురించి చెబుతాడు. నీలా తండ్రితో ప్రభుకి మధ్య సమస్య ఏంటి? ఇద్దరూ బ్రేకప్ చెప్పుకోవడానికి కారణమేంటి? డెస్టినేషన్ వెడ్డింగ్‌లో పరిచయమైన అంజలి (రమ్య రంగనాథన్) ఏం చేసింది? నీలా పెళ్లి ఎవరితో జరిగింది అన్నది సింపుల్‌గా కథ.

దర్శకుడిగా ధనుష్ తీసిన మూడో చిత్రమిది. యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ సినిమా. బ్రేకప్ సాంగ్‌తో సినిమా మొదలవుతుంది. ఓ మధ్య తరగతి కుర్రాడు, అత్యంత ధనిక కుటుంబంలో పుట్టిన అమ్మాయి మధ్య సాగే ప్రేమ కథ ఇది. కొంత జర్నీ తర్వాత బ్రేకప్. మాజీ ప్రియురాలి పెళ్లికి అతిథిగా వెళ్లడం వంటివి చాలా సినిమాల్లో చూశాం. ఆ తర్వాత ఏం జరిగిందన్నదే ఆసక్తికరం. ఇక్కడ కూడా అదే స్పెషల్. కథ మొదలై అప్పుడే ఇంటర్వెల్ అయిందా అనిపించేంత క్యూట్‌గా ప్రేమ కథ చూపించి, కొంత సేపు నవ్వులు పూయించి రొటీన్ లవ్ స్టోరీనే అయినా ఇంకాస్త ఉంటే బాగుండు అనిపించేలా చేశాడు దర్శకుడు. న్యూ ఏజ్, యూత్ పల్స్ పట్టుకోవడంలో దర్శకుడు సఫలం అయ్యారు. ఈ జనరేషన్, టీనేజ్ యూత్ ఎలా ఉన్నారనేది చూపించాడు. అయితే ఇది కష్టమైన కథ కాదు.. కష్టంగానూ తీయలేదు. చెప్పాలనుకున్నది స్ట్రెయిట్ అండ్ సింపుల్ వేలో చెప్పారు. థియేటర్‌లో చప్పట్లు మోగి, ఈలలు కొట్టే కొన్ని సన్నివేశాలను ధనుష్ బాగా ప్లాన్ చేసుకున్నారు. ఈ జనరేషన్ లవర్స్‌లో చాలామంది బుజ్జి, బుజ్జమ్మ.. కన్నా' అంటూ ముద్దులు పెట్టుకోవడం చూస్తుంటాం. అటువంటి జంటను చూసి 'ఏంట్రా ఇది?' అంటే 'క్రింజ్' అని చెప్పడంతో థియేటర్లలో విజిల్స్ మోగాయి. 'వీడేంట్రా ఇంత మంచోడు' అనే సీన్ కూడా పేలింది. ప్రేమ, భావోద్వేగాలు, డీప్, డెప్త్ వంటి భారీ మాటలు ఎక్కడా ఇరికించలేదు. ధనిక అమ్మాయి పేదవాడి ప్రేమలో పడటం కొత్తేమీ కాదు. కానీ ఆ లైన్‌కు ధనుష్ చేసిన ట్రీట్‌మెంట్ బావుంది. క్యారెక్టర్స్ మీద ఎక్కువ భారం వేయకుండా సందర్భానుసారంగా ఫన్ ఇవ్వడానికి ఎక్కువ ట్రై చేశాడు. అయితే అది అక్కడక్కడా డల్ అయింది. సెకెండాఫ్ కాస్త వేగం పెరిగింది.నటీనటుల విషయానికొస్తే.. ప్రభు పాత్రలో పవిష్ ఒదిగిపోయాడు. తొలి సినిమా అనే భావన ఎక్కడా కలిగించలేదు. నటనలో మేనమామ ధనుష్ తాలుక రిఫరెన్స్ కనిపించింది. పాత్రకు తగ్గట్లు చేసుకుంటూ వెళ్లిపోయాడు. అయితే పవిష్‌ను హీరోగా నిలబెట్టడానికి మంచి స్టోరీ ఎంచుకున్నాడు ధనుష్. భావోద్వేగాలు పండించడంలో ఇంకా పరిణితి చెందాలి. అనిఖా సురేంద్రన్ క్యూట్‌గా కనిపించింది. కొన్ని సీన్స్‌లో ఆమె ఏడుస్తుంటే నవ్వుతుందేమో అనే అనుమానం కలుగుతుంది. ఎక్స్‌ప్రెషన్స్ ఇంప్రూవ్ చేసుకోవాలి. అందం తో పాటు అభినయంతో రబియా ఖాటూన్, రమ్య రంగనాథన్ ఆకట్టుకున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్ నిడివి తక్కువ. ఉన్నంతలో బాగా కనిపించారు. 'గోల్డెన్ స్పారో' సాంగ్‌లో ప్రియాంకా అరుల్ మోహన్ మెరిశారు. హీరో ఫ్రెండ్ రాజేష్ రోల్ చేసిన మ్యాథ్యూ థామస్ (ప్రేమలు ఫేం)సినిమాకు మెయిన్ హైలెట్. అతను తెరపై కనిపించిన ప్రతిసారీ నవ్వులు పూయించాడు. నటన, టైమింగ్, డైలాగ్ డెలివరీ బావున్నాయి. శరణ్య పొన్‌వణ్ణన్, ఆర్.శరత్ కుమార్, 'ఆడుకాలం' నరేన్ పాత్రలు సోసోగా ఉన్నాయి. సాంకేతిక నిపుణులు పనితీరుకొస్తే లియోన్ బ్రిట్టో కెమెరా వర్క్ ప్లజెంట్‌గా ఉంది. జీవీ ప్రకాష్ పాటల్లో కొత్తదనం లేదు. ఆర్‌ఆర్ అక్కడక్కడా బాగానే అనిపించింది. పాటల్లో తెలుగు సాహిత్యం అర్థమయ్యేలా ఉండే బాగుండేది. డబ్బింగ్, లిప్‌సింక్ విషయంలో జాగ్రత్త తీసుకోవాల్సింది. నిర్మాణ విలువలు బావున్నాయి. సీక్వెల్ అనౌన్స్‌మెంట్‌తో ఎండ్ కార్డు వేశాడు. "ఇదొక సాధారణ ప్రేమకథ' అనే ట్యాగ్‌లైన్‌తో ఎక్కువ అంచనాలు పెట్టుకోవద్దని దర్శకుడు ధనుష్ ముందే చెప్పాడు. 'రాయన్' లాంటి రస్టిక్ యాక్షన్ క్రైమ్ డ్రామా తీసిన ధనుష్ వెంటనే ఇలాంటి ఓ క్యూట్ లవ్ స్టోరీతో మేజిక్ చేశాడు. రోజూ చూస్తే జాబిలమ్మ అయినా, ఒక్కోరోజు చాలా అందంగా కనిపిస్తుంది. అలాగే రొటీన్ లవ్ స్టోరీస్‌ని కాస్త ఎంగేజింగ్‌గా, ఎంటర్ టైనింగ్‌గా చెప్పగలిగితే 'జాబిలమ్మ నీకు అంత కోపమా'లాగా క్యూట్‌గా అనిపిస్తుంది. ఏ అంచనాలు లేకుండా థియేటర్‌కు వెళ్తే హాయిగా నవ్వించే సినిమా ఇది.

తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in